తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
12 మార్చి 2026
పేజీలు : 12
Follow :

# సర్వేయర్లు ఉత్తమ సేవలు అందించాలి

**గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల నడిగడ్డ,మార్చి 11 (జనం సాక్షి) లైసెన్స్ సర్వేయర్లు నిబంధనల ప్రకారం ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 69 మందికి లైసెన్స్ పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే సర్వేకు సంబంధించిన సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రైవేటు భూములతో పాటు నక్ష లేని గ్రామాలకు సర్వే చేయవచ్చన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రైవేట్ సర్వేయర్లకు పారితోషికం చెల్లించబడుతుందని తెలిపారు. ఆయా భూముల బౌండరీల సర్వేకు, ఇతర పనులకై దరఖాస్తు చేసుకున్న పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలను అనుసరించి సర్వే చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ క్రమబద్ధీకరణకు కూడా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. లైసెన్సు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారందరికీ కలెక్టర్ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా సర్వే,భూ రికార్డుల అధికారి నూకరాజు,డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు, వివిధ మండలాల సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తం

**ఈవీఎం గోదాశీను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 11 (జనం సాక్షి)
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాశీను త్రైమాసిక తనిఖీలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి.ఈ.ఓ ,రాష్ట్ర ఈ.వి.యం.నోడల్ ఆఫీసర్ బి.హరి సింగ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో నవీన్,ఎన్నికల డి.టి.జాఫర్, రాజకీయ పార్టీల ప్రతినిదులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ కోళ్లకు వింత వైరస్

**లక్షల్లో కోళ్ల మృత్యువాత**
**నష్టాల్లో పౌల్ట్రీ రైతులు**
**అప్పుల ఊబిలో**
**ఇరుక్కుపోయామని పౌల్ట్రీ రైతులు ఆవేదన**



వెల్దుర్తి మార్చి 11 జనం సాక్షి
రైతులు తమ వ్యవసాయానికి అనుసంధానంగా నాలుగు డబ్బులు సంపాదించేందుకు అప్పులు చేసి వేసుకున్న పౌల్ట్రీ రైతుకు వారు పెంచుతున్న పౌల్ట్రీ కోళ్లకు వింత వైరస్ సోకి లక్షల్లో కోళ్లు మృతి చెందడంతో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలరూపాయలు అప్పులు చేసి కోళ్ల ఫారాలు వేసుకుంటే ఆర్ డి తోపాటుఇతర అంతుచిక్కని వైరస్ లు సోక దంతో రోజువారిగా చేతికి అందిన కోళ్లు మృత్యువాత పడడంతో కోళ్ల ఫారం రైతులు కుదైలవుతున్నారు. వ్యవసాయంతో పాటు కోళ్ల ఫారం లో కష్టం చేసుకొని కోళ్లను పెంచుకొని నాలుగు డబ్బులు సంపాదించుకుందాం అనుకుంటే అంత చిక్కని వ్యాధులు సోగి తమ రెక్కల కష్టం వృధా అవుతుందని రైతులు కంటతడి పెడుతున్నారు. కోళ్ల ఫారాల షెడ్లు నిర్మించుకునేందుకు అప్పులు చేస్తే అసలు అప్పులు ముట్టకపోగా వడ్డీ మీద పడి అప్పుల భారం పెరిగిందని రైతులు తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యాలు పౌల్ట్రీ రైతులను నష్టపరచకుండా కమిషన్లు ఇచ్చే ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



## సింగూరు ప్రాజెక్టును సందర్శించిన ఎన్‌డిఎస్‌ఏ బృందం

పుల్కల్, మార్చి11 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టును బుధవారం (ఎన్డీఎస్ఎ) నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం కమిటీ సభ్యులు చైర్మన్ విజయ్ త్రయంబక్ దేశాయి, జియో టెక్నికల్ మురళీధర్, హైడ్రాలజీ సతీష్ కుమార్ సందర్శించారు. ప్రాజెక్టుకు చేపట్టిన రివిట్మెంట్ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. 16 కోట్లతో 6 కిలోమీటర్ల మేర రివిట్మెంట్ పనులను చేపట్టారు. జూన్ వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని ఇరిగేషన్ శాఖ ఎస్సీ రఘునందన్ రావు, సిఈ రాజమ్మ, మిగతా2లో

## రిజర్వాయర్‌కు వ్యతిరేకంగా
## 73వ రోజు మోకాళ్ళపై అర్ధనగ్న ప్రదర్శన

**- ప్రాణాలు పణంగా పెట్టైనా సరే రిజర్వాయర్ అడ్డుకుంటాం**
**- గొల్లపల్లి చిర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష నాయకులు**



రేవల్లి, మార్చి 12 (జనంసాక్షి) : గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్‌కు వ్యతి ఒకంగా 73 వ రోజు శాంతియుతంగా నిరసన దీక్ష కొనసాగిస్తుండగా పాల కులు స్పందించక పోవడంతో బుధవారం రిజర్వాయర్ వ్యతిరేక పోరాట సమితి అఖిలపక్ష నాయకులు మోకాళ్ళ పైన కూర్చోని అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగే ప్రాజెక్టుపైన ఎందుకు పాలకులు చిత్తశుద్ధి చూపిస్తున్నారు. పేద ప్రజలపై ఎందుకు ఇంత కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారు. మా ఆరు గ్రామాల రైతులు ఆరుగాళం పండించిన పంటను నాలుగు వ్రేళ్ళు నోట్లోకి వెళ్లకుండా మా నోట్లో మట్టి కోట్టే ప్రాజెక్టు మాకు వద్దు అని తెలియ చేస్తూ ప్రాజెక్టు అని ఎవరూ వచ్చిన మా ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతాం అని హెచ్చరించారు. మాజీ సర్పంచ్లు దొడ్ల రాములు, రమేష్ యాదవ్, బంకల సునీల్ కుమార్, నాయకులు అబ్దుల్ మహమూద్, బంకల జాన్, జెట్టి కృష్ణ, సుబ్బా రెడ్డి, బంకల స్వామి, కిష్టరాజు, వీరపాగ లక్ష్మణ్, వెంకటయ్య, చెన్నయ్య, దొడ్ల ప్రేమ్ కుమార్, ఎల్లస్వామి పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**సీపీఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్‌తో నిరసన**




చేర్యాల (జనంసాక్షి) మార్చి 11 : యుద్దాల సాకుతో కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరల పెంపును విరమించుకోవాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద జాతీయ రహదారిపై ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పన్నెండు సంవత్సరాల కాలంలో అనేకసార్లు వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు సుంకోజు రజిత, డివిజన్ నాయకులు గూడెపు సుదర్శన్, బూరుగు సత్తయ్య, మల్లం అంజయ్య, గజ్జల సురేందర్, గూడెపు సంతోష, అందె యాదవ్వ, పద్మ, లచ్చవ్వ, రాములు, లచ్చయ్య పాల్గొన్నారు.



# పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు

**గోడల పరిస్థితిని పరిశీలించి అవసరమైన మరమతుల ప్రణాళికను సిద్ధం చేసి నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తాం : ఇంజనీరింగ్ అధికారి**

మహమ్మదాబాద్,మార్చి11 జనంసాక్షి : మండలంలోని నంచర్ల మండల కేంద్ర ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఘటన నేపథ్యంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు భవనాన్ని పరిశీలించారు. మంగళవారం 2,వ తరగతి గదిలో పైకప్పు స్లాబ్ పెచ్చులు ఊడిపడి ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.ఘటనపై జిల్లా విద్యాధికారి జి.ప్రవీణ్ కుమార్ పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించి ఇంజనీరింగ్ విభాగానికి సమాచారం అందించారు. బుధవారం నాడు ఏఈ ఏక్బాల్ పాఠశాలకు చేరుకుని భవనాన్ని సమగ్రంగా పరిశీలించారు. తరగతి గదుల పైకప్పులు, గోడల పరిస్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మతులపై అంచనా వేసి ప్రణాళికను సిద్ధం చేసి జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేవిం నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు రేణుకాదేవి, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎంఎన్‌ఓ)సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జి.సంజీవరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ జడ్పీ హైస్కూల్‌లో వీడ్కోలు సమావేశం

**- ఆడి పాడిన పలువురు విద్యార్థులు**




కోహెడ మార్చి 11 (జనంసాక్షి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహిం చారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనం గా వీడ్కోలు పలికారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు మహమ్మద్ మహమూద్ మాట్లాడారు. గ్రామ సర్పంచ్ బండెల సుజాత మాట్లాడుతూ విద్యార్థులు భయం లేకుండా పరీక్షలను వ్రాసి భవిష్య త్తులో బాగా చదువుకొని మరిన్ని రంగాల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు నగేష్, స్వప్న, ఓదెలు, సద్గుణ చారి, సంపత్, రవీందర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లిలో 'పది' వీడ్కోలు సమావేశం

కోహెడ మార్చి 11 (జనంసాక్షి): మండలంలోని తంగళ్ళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో 10వ తరగతి విద్యార్థులు వారు గత ఐదు సంవత్సరాల నుండి ఈ పాఠశాలలో చదువుకున్నప్పటి నుండి ఉన్న తీపి జ్ఞాపకాలు, టీచర్లతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. మాకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయుల మాకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టే విధంగా చదివి, పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి స్థానిక గ్రామ సర్పంచ్ బోయిని సంపత్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మ, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, ఏపీపీసీ చైర్ పర్సన్ కొత్తూరు స్వరూప, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి

పుల్కల్ మార్చి 11 ( జనం సాక్షి) మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టు సమీపంలో చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం పెద్దరెడ్డిపేట గ్రామానికి చెందిన గాజుల యాదుల్ (39) సదాశివపేట ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో కాంట్రాక్టు ఉద్యోగిగా విధులు నిర్వ ఇస్తుం దేవాడు. మంగళవారం రాత్రి విధులు నిర్వహించి ఇంటికి వచ్చిన యాదుల్ బుధవారం ఉదయం లేచిన వెంటనే మాలపాడు వెళ్లి కల్లు సేవించి వచ్చే క్రమంలో అదే మత్తులో అతివేగంగా వస్తు రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టడంతో యాదుల్ అక్కడికక్కడే రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. మృతుడి భార్య గాజుల నసీమా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నామని పుల్కల్ ఎఎస్ఐ వెంకటేశం విలేకరులతో తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆర్థిక సహాయం

కల్వకుర్తిరూరల్,మార్చ్ 11,(జనంసాక్షి) : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలంలోని ఎలికట్ట గ్రామంలో సరోజనమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఎల్లికట్ట గ్రామబిఆర్ఎస్ పార్టీనాయకులద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉపసర్పంచ్ బలగం కేశవులు,కంఠం రవి,కృష్ణ, ఆంజనేయులు, జంగిలి, కంఠం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## టేకూర్ విద్యార్థులకు తొలగిన దాహార్తి



న్యాల్ కల్, మార్చు 11, (జనం సాక్షి) : గత కొన్ని నెలలుగా మండలంలోని టేకూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాహార్తిని తీర్చేందుకు స్థానిక సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దృష్టి సారించారు. గ్రామ పంచాయతీ నిధులతో ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టారు. గ్రామ శివారులోని మైబు సుభాని దర్గా నుండి పాఠశాల ఆవరణ వరకు ప్రత్యేకంగా పైప్ లైన్ ఏర్పాటు చేసి, అసౌకర్యంగా మారిన ట్యాంకుకు అవసరమైన మరమ్మతులు చేపట్టిన అనంతరం బుధవారం త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సంగీత చొరవతో విద్యార్థులకు త్రాగునీటి ఎద్దడి తొలగడంతో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పోషకులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి విగ్నేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు మైపాల్, నాందేవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు వీడ్కోలు





తూప్రాన్ మార్చి 11 (జనం సాక్షి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్లకల్‌లో 10 వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడుకోలు చెప్పినారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జోన్నోజు రంగాచారి, నరేందర్ రెడ్డి లు హాజరయ్యారు. పదవ తరగతి, 9వ తరగతి ఉపాధ్యాయులు మమత, నాగిరెడ్డి, స్టెల్లా రాణి, రత్న శ్రీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినాయి. నాగరాజు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పినారు. చిత్రమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఉంటాయని నాగరాజు గౌడ్ తెలిపినారు. ఉప సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్లి తమ సొంతగా ఫ్యాక్టరీలు, కంపెనీలు పెట్టే స్థాయిలో ఎదగాలని కోరినారు. పాఠశాల విద్యార్థుల విద్యార్థుల ప్రతిభను కొనియాడినారు. అనంతరము 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు హాల్ టికెట్లను నాగరాజుగౌడ్, ప్రవీణ్, రంగాచారి ప్రధానోపాధ్యాయులు చేతుల మీద అందజేసినారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

– గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నడిగడ్డ, మార్చి 11(జనం సాక్షి) ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది ప్రతి రోజు సమయానికి ఆసుపత్రికి హాజరవుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ల్యాబ్ రిపోర్టులు, సర్జరీలు వంటివి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది వంద శాతం హాజరు ఉండాలన్నారు. ప్రతి రోజు హాజరు వివరాలు తప్పనిసరిగా బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు కూడా తమ హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలన్నారు. కొన్ని వార్డులలో ఫ్యాన్లు పనిచేయడం లేదని గమనించి, వాటిని వెంటనే సరి చేయించి అన్ని ఫ్యాన్లు పని చేసేలా మరమ్మతులు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఎక్కడా పేషెంట్లు నిలబడకుండ, వారికి సౌకర్యంగా, వేగంగా వైద్య సేవలు అందేలా టోకెన్ సిస్టమ్ అమలు చేయాలన్నారు. ఆసుపత్రి టాయిలెట్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి శుభ్రం చేసి చార్ట్‌లో రాయాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా, పిచ్చి మొక్కలు లేకుండా ఉంచాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. వేసవి నేపథ్యంలో రోగులకు త్రాగునీరు సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలో పలుచోట్ల ఫ్లోర్, పై కప్పు సంబంధించి ఉన్న లోపాలను సరిచేసేందుకు టీఎస్ఎంఐడీసీ సిబ్బంది రిపేర్ల వివరాలతో



నివేదిక అందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసుపత్రిలో భోజనం అందిస్తున్న సిబ్బందితో మాట్లాడి పౌష్టికాహారం అందించాలన్నారు. ల్యాబ్, రేడియాలజీ మరియు డయాగ్నోస్టిక్ సెంటర్స్‌ను పరిశీలించి, ల్యాబ్ రిపోర్టులు, ఎమర్జెన్సీ టెస్టులు త్వరగా పూర్తి చేసి రోగులకు అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, కలెక్టర్ వెంటనే స్పందించి రోగులకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఎంఓ హేమలత, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైలు

**వేసవికాలం ప్రత్యేక హైదరాబాద్ నుంచి దేశీయ విమాన ప్యాకేజీలు**

**ఏప్రిల్ 28 వ తేదీ నుండి జూన్ 12వ తేదీ లలో 4 ప్రత్యేక ప్యాకేజీలు**

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 11 (జనం సాక్షి) తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఏప్రిల్ 28 వ తేదీ నుండి జూన్ 12వ తేదీ లలో 4 ప్రత్యేక ప్యాకేజీలను "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్ సిటిసి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ వివరాలు: అయోధ్య-కాశీ: బైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర పూరి కోణార్క్-బైద్యనాథ్ ధామ్ - వారణాసి అయోధ్య ప్రయాగరాజ్. ఈ యాత్ర ఏప్రిల్ 28వ తేదీన ప్రారంభమై మే 7 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/-3 ఏసీ ధర 26,100/- 2 ఏసీ ధర 34,100/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని,దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది. హరిద్వార్-మాతా వైష్ణోదేవి-రిషికేష్-యాత్ర: (యస్ సి జెడ్ బి జి57 ): మధుర-బృందావనం-మాతా వైష్ణోదేవి-హరిద్వార్- రిషికేశ్. ఈ యాత్ర మే 12వ తేదీన ప్రరంభమై మే 21వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,500/- 3 ఏసీ ధర 25,700/- 2 ఏసీ ధర 33,400/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై భువనగిరి, జనగాం, కాజీపేట, పెద్దపల్లి, మంచిర్యాల్ , బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హార్ష, వార్తా ఉ నాగ్పూర్ మీదుగా వెళ్తుంది. అరుణాచలం - చిదంబరంతో దివ్య దక్షిణ యాత్ర : (యస్ సి జెడ్ బి జి58): తిరువణ్ణామలై ళిఅరుణాచలంరి - రామేశ్వరం - మధురై - కన్యాకుమారి - త్రిచి - తంజావూరు - చిదంబరం. ఈ యాత్ర మే 24 వ తేదీన ప్రారంభమై మే 31 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,500/-, 3 ఏసీ ధర 21,700/- , 2 ఏసీ ధర 27,900/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది. బైద్యనాథ్ ధామ్‌తో అయోధ్య కాశీ పుణ్య క్షేత్ర యాత్ర - యమునా నది పుష్కరాలు ప్రత్యేకం : (యస్ సి జెడ్ బి జి59): పూరి - కోణార్క్ - బైద్యనాథ్ ధామ్ - వారణాసి - అయోధ్య - ప్రయాగరాజ్. ఈ యాత్ర జూన్ 03 వ తేదీన ప్రారంభమై జూన్ 12 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/-, 3 ఏసీ ధర 26,100/- , 2 ఏసీ ధర 34,100/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడద వోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళు ్తంది. సౌకర్యాలు : రైలు, బస్సు, హటరీటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్ర భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, ప్రయాణ బీమా. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030733, 9281030734, 9281030744, 9281030759 లకు సంప్రదించాలని. మరిన్ని వివరాలకు ww.irctctourism.com వెబ్సైట్‌ని సంప్రదించాలని తెలిపారు. థాయిలాండ్: 4రాత్రులు/5 రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:24) టికెట్టు ధర రూ. 53,800/- శ్రీలంక: 5రాత్రులు/6రోజులు (టూర్ డేట్: మే:14) టికెట్టు ధర:రూ. 62,750/- యూరోప్: 13రాత్రులు/14రోజులు (టూర్ డేట్: మే:24) టికెట్టు ధర: రూ. 4,41,650/-అసిస్టెంట్ మేనేజర్ ఐఆర్సిటిసి - టూరిజం పి.వి. వెంకటేష్ తెలిపారు



# ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే విధంగా చర్యలు

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి11(జనం సాక్షి) ప్రజా పాలన - ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, బుధవారం నాడు సి.బి. పూజిత కార్పొరేటర్ 40వ డివిజన్ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రతను పరిశీలించి, చిన్నారులకు శుభ్రమైన, ఆరోగ్య కరమైన వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళారంజని, పద్మ, లలిత ఆయాలు ప్రమీల, సువర్ణ, కమలాభాయి పాల్గొని కేంద్రం నిర్వహణ మరియు పిల్లలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. చిన్నారుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వార్డ్‌లోని మున్సిపల్ శానిటేషన్ పరిస్థితులను కూడా పరిశీలించారు. ముఖ్యంగా నాలా క్లీనింగ్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, వార్డ్‌లో పరిశుభ్రతను మెరుగుపరచాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్డ్ అభివృద్ధి, పరిశుభ్రత మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ముంగి సర్పంచ్ అరుణా రెడ్డికి అరుదైన గౌరవం

**ఢిల్లీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలకు ఆహ్వానం**

న్యాల్ కల్, మార్చ్11, (జనం సాక్షి) : సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, ముంగి గ్రామ సర్పంచ్ అరుణా - శ్రీనివాస్ రెడ్డికి అరుదైన ఆహ్వానం దక్కింది. ఇటీవల జరిగిన వారం రోజుల పాటుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో అరుణ రెడ్డి విజయం సాధించారు. న్యూఢిల్లీలో కొనసాగుతున్న అంతర్జాతీయ మహిళోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల11, చివరి రోజున జరగనున్న కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 16 సర్పంచులకు ఆహ్వానం అందగా, సంగారెడ్డి జిల్లా నుండి ముంగి గ్రామానికి చెందిన సర్పంచ్ ఒకరికి మాత్రమే ఆహ్వానం అందింది. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీఓ సౌజన్యతో కలిసి న్యూఢిల్లీకి బయలుదేరారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోనున్నారు. జిల్లాలోనే ముంగి గ్రామ సర్పంచ్ కు ఆహ్వానం అందడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

# అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



అయిజ జనం సాక్షి : జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజక వర్గం, అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని 4వ వార్డు కౌన్సిలర్ జ్యోతి మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు,, కమిషనర్ సైదులుకి వినతి పత్రం అందజేశారు. అయిజ-గద్వాల్ రోడ్డు సర్వే నంబర్ 65 గల సీలింగ్ భూమిని ఫైర్ స్టేషన్‌కు కేటాయించాలని కౌన్సిలర్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పేదలకు 7 ఎకరాల సీలింగ్ భూమి కేటాయించినా, కొందరు మాత్రమే కబ్జా చేసు కున్నారు. మిగిలిన భూమిని రియల్ ఎస్టేట్ దళారులు ఆక్రమించి అమ్ముతూ లాభాలు పొందుతున్నారు.ఈ భూమిపై ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తే మున్సిపాలిటీ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో అగ్నిప్రమాదాల నుంచి ఆస్తి నష్టాలను నివారించవచ్చని కౌన్సిలర్ జ్యోతి స్పష్టం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్.

# విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

అయిజ జనం సాక్షి : పదవ తరగతి 2025-2026 విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భూంపూర్ లో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి. పి.వకుళ మాలిక, జిహెచ్‌ఎం అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సమావే శంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు సిద్ధంగా ఉండాలని కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు., పరీక్ష కేంద్రంలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా సంసిద్ధతతో, మంచి ప్రణాళికతో ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం యం.భీమేశ్వర్ రెడ్డి,రవి ప్రకాష్ రెడ్డి, ఉమాదేవి మేడం,రాజగోపాల్ రెడ్డి, నరేష్ గౌడ్, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.





## నాణ్యమైన విద్య, పౌష్టికాహారం ఇవ్వాలి

– ఎంఈఓ రాములు దయళ్

అయిజ జనంసాక్షి : అయిజ మండలం పులికల్,రాజాపూర్ గ్రామాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని మండల విద్యాధికారి (ఎంఈఓ) రాములు దయాల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన పులికల్, రాజాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించిన ఆయన, మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## క్రీడాకారులకు ఉచిత శిక్షణ



మక్తల్, మార్చి 11 (జనంసాక్షి)

తెలంగాణ క్రీడా పాఠశాలలలో ప్రవేశం కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న బాల బాలికలకు, మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి మక్తల్ మున్సిపాలిటీ ప్రక్కన గల ప్రాథమిక పాఠశాలలో 7 క్రీడ అంశాలలో ఉచితంగా మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు అధ్యక్షుడు, విశ్రాంత పిఈటి బి.గోపాలం తెలిపారు. బుధవారం 12 మంది బాల బాలికలకు క్రీడా దుస్తులు అందజేసినట్లు బి .గోపాలం తెలిపారు. ఎస్జీటీ టీచర్ గా పనిచేస్తున్న జాతీయ స్థాయి (ఖో ఖో సిల్వర్ మెడల్) క్రీడాకారిణి బి. దీప తన విద్యార్థు లను క్రీడా పాఠశాలకు పంపాలనే తపనతో ఆన్లైన్లో దరఖాస్తు చేయించి, వారికి క్రీడలలో శిక్షణ ఇప్పిస్తున్నారని బి.గోపాలం తెలిపారు. ఇంకా ఎవ రైనా క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు ఉంటే, వారు కూడా ఈ శిక్షణలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఈనెల 27 వరకు ఈ శిక్షణ శిబిరం జరుగుతుందని, ఈనెల 28 నుండి మార్చి 1 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా స్థాయి క్రీడా పాఠశాల కొరకు జరుగు ఎంపికలో పాల్గొంటారని బిగోపాలం తెలిపారు.

## అనాథ మానసిక దివ్యాంగులకు అన్నదానం

రాజాపూర్, మార్చి 11(జనంసాక్షి) : బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాజాపూర్ మండల యూత్ వింగ్ అధ్యక్షుడు, సత్యేశ్వరా మానసిక దివ్యంగుల అనాథ ఆశ్రమంలో దాదాపు వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పుట్టినరోజు, వివాహవార్షికోత్సవాలకు చాలామంది పార్టీల పేరుతో ఎంతో డబ్బును వృధా ఖర్చు చేస్తుంటారు. కానీ అభిమన్యు యువసేన సభ్యులు ఇలా మానసిక దివ్యంగుల అనాథలకు అన్నదానం, దుప్పట్లు పంచడం లాంటి మంచి కార్యక్రమాలు చేయడంలో బంగారి వెంకటేష్ ముందుంటాడు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే కసిరెడ్డి

**- బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత**



కల్వకుర్తిరూరల్,మార్చ్ 11,(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం మార్చాల గ్రామానికి చెందిన పోతేపల్లి జంగమ్మ అనే లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని తన నివాసంలో నియోజకవర్గ నాయకులతో కలిసి అందజేసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో తోడ్పాటు అందిస్తున్నదని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని, అవసరమైన వారికి ఈ పథకం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కుటుంబానికి ఇది ఎంతో ఉపశమనం కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, నాయకులు హరీష్ రెడ్డి భాస్కర్,అజీజ్,వద్దే రాజు,సాయి, వివిధ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాణ శ్రీరామనవమి మహోత్సవాలు



మక్తల్, మార్చి 11 (జనంసాక్షి)

రామాయణంలో ఉన్న నీతిని ప్రతీ హిందువు నిత్య జీవితంలో ఆచరించాలని విశ్వహిందు పరిషత్ సంఘటన మంత్రి కన్నెబోయిన వెంకట్ అన్నారు. మక్తల్ ప్రఖండ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం వీహెచ్పీ ప్రఖండ అధ్యక్షుడు సత్యనారాయణ నిర్వహించిన ప్రఖండ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం నుంచి పది రోజుల పాటు ప్రతీ గ్రామంలో శ్రీరామ నవమి మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించు కోవాలని కోరారు. శ్రీరాముని గుణగణాలను సనాతన ధర్మాన్ని ప్రజలకు వివరించాలన్నారు. హిందువులందరూ ఐక్యంగా జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ పట్టణ ఉపాధ్యక్షుడు జుట్ల హనుమంతు, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సహ సంయోజక్ మూర్తి, శివ, అక్షయ్, శ్రీను, లింగం తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ 2 ట్యాంక్ పనులు ప్రారంభం



**రూ. 1 కోటి 40 లక్షలతో 16వ వార్డులో నిర్మాణం**

మక్తల్, మార్చి 11 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డైరీ మత్స్య క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఎల్బీ కాలనీలో అమృత్ టు పథకంలో భాగంగా కోటి 40 లక్షల రూపాయల నిధులతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం ప్రారంభించినట్లు స్థానిక వార్డ్ కౌన్సిలర్ అల్లూరి పావని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అ ల్లూరి పావని మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో ఇప్పటికే 16వ వార్డులో కోట్లాది రూపాయల తో సీసీ రోడ్లు ,డ్రైనేజీలు, పైప్ లైన్ పనులు చేపడుతున్నామని, తాజాగా వాటర్ ట్యాంక్ నిర్మాణం ప్రారంభి చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు మహేష్, ప్రభాకరన్, బలరాం నాయుడు, రాజశేఖర్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్యూరి రవికుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, వల్లంపల్లి మధు, ప్రవీణ్ కుమార్, గురు రాజ్, అశిబదాస్ రావు, మహమ్మద్, బాసిద్దీన్, ఉసాముద్దీన్, బోయ నరసింహ, రాము, కడిచూర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట 13వ వార్డ్‌లో పారిశుద్ధ్య కార్యక్రమం



అచ్చంపేట మార్చి 11 జనం సాక్షి :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం) బుధవారం అచ్చంపేట పట్టణంలోని వలపట్ల కాలనీ 13వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పట్టణ ప్రాంతాల్లో మరింత పరిశుభ్రంగా, సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అదనపు కలెక్టర్ చేసిన సూచనలు వలపట్ల ప్రాంతంలోని పరిశుభ్రత, చెత్త నిర్వహణ, కసరత్తులు, ఇతర పారిశుద్ధ్య చర్యల్లో ముందడుగు వేయడానికి మార్గదర్శకంగా ఉంటాయని గుర్తించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గా ర్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మురళి, ఇతర అధికారులు పాల్గొన్నారు. వారంతా ప్రజలకి సౌకర్యం కల్పించే విధంగా వలపట్ల ప్రాంతాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్య కరంగా ఉంచే దిశగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజల్లో పారిశుద్ధ్య పట్ల అవగాహన పెంపొందించడమే కాకుండా, పట్టణ ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగా, సురక్షితంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే మెరుగైన విద్యా బోధన



గద్వాల నడిగడ్డ,మార్చి 11 (జనం సాక్షి)

ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిష్ణాతులైన అధ్యాపకులు మెరుగైన విద్యా బోధన చేస్తారని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని ప్రభుత్వ ఎంఏఎల్ డి డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించే దుకు ముద్రించిన కరపత్రాలను బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కళాశాల అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కళాశాలలో ఆంగ్ల, తెలుగు మాధ్యమంలో అనేక కోర్సులు ఉన్నాయని, ఇక్కడ విద్యను అభ్యసించిన వేలాదిమంది మంచి స్థాయిలో స్థిరపడడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యా ర్థులు దోస్త్ వెబ్ ఆప్షన్‌లలో ఈ కళాశాలకు మొదటి ప్రాధా న్యతను ఇచ్చి ఎన్నుకోవాలిందిగా ఈ సంద ర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమ ంలో కళాశాల ప్రధానాచార్యులు షేక్ కలందర్ బాష, అధ్యాపకులు చంద్రమోహన్, సంపత్ కుమార్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను తరిమేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

**వట్టెం గ్రామంలో అవగాహన ర్యాలీ, ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ పి రాములు**

**ప్లాస్టిక్ రహిత ప్రపంచం కోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నినాదాలు**




నాగర్ కర్నూల్, మార్చి 11 (జనంసాక్షి) : డ్రగ్స్‌ను తరిమేద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని ఎన్ఎస్ఎస్ చైర్మన్ పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు పిలుపునిచ్చారు. బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామంలో బుధవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు డ్రగ్స్ వినియోగం మరియు పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ స్వయం ప్రతిపత్తి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత ఐదు రోజులుగా వట్టెం గ్రామంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ ప్రజల్లో పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు,గ్రామ సర్పంచ్ పి. జ్యోతి శంకర్, ఉపసర్పంచ్ వి. వినీత్ గౌడ్‌లు మాట్లాడుతూ, యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచిం చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. నాగరాజుచ శివ దొడ్ల మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాప కులు మనోజ్ కుమార్, యాదగిరి, వట్టెం గ్రామ వార్డు మెంబర్లు, యువకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాధితుల్లో నమ్మకాన్ని కలిగించాలి

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**




నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి11(జనం సాక్షి):బాధితులకు పోలీస్ స్టేషన్ కు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని బాధితులకు కల్పించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. బుధవారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వారికి పోలీసులంటే భరోసా భద్రత కలిగేలా సమర్థవం తంగా పనిచేయాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రికార్డులు,నమోదు అవుతున్న కేసుల వివరాలు పరిశీలించారు.కేసుల దర్యా ప్తులో అలసత్వం వహించ వద్దని, కేసు నమోదు అయిన వెంటనే బాధితులకు రిసిప్ట్, ఎఫ్ఐఆర్ కాపీ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఘటనలపై సమాచారం అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి ఆన్ సైట్ ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. డయల్-100 కాల్స్‌కు బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది వెంటనే స్పందించి సంఘట నా స్థలానికి చేరుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచుతూ గ్రామాలను తరచూ సందర్శించాలని, పాత నేర స్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీల్లో నారాయణపేట రూరల్ ఎస్ఐ రాముడు పోలీ సు సిబ్బంది పాల్గొన్నారు.



## సింగూరు ప్రాజెక్టును సందర్శించిన ఎన్‌డిఎస్‌ఏ బృందం

ఈ ఈ భీమ్‌కు సూచించారు. పనుల నిమిత్తం ప్రాజెక్టులో ఎనిమిది టిఎ ంసిల నీటిని నిల్వ ఉంచారు. తాగు నీటికి ఎలాంటి డోకా ఉండదని అధికారులు తెలిపారు. క్రాప్ హాలిడే ప్రకటించినందున వ్యవసా యానికి మాత్రం సాగునీరు అందించలేమన్నారు. పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులకు తెలియజేశారు.వారి వెంట డి ఈ నాగరాజు,జే ఈ జగన్నాథరావు ఉన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 11(జనం సాక్షి): ప్రజల సమస్యలను తెలుసు కోవడం, పరిష్కరించడంలో భాగంగా ఈ నెల 12 న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, ఫిర్యాదు దారులు కాల్ చేయాలనుకునే వారు ఎస్పీ ఆఫీస్ నంబర్: 0850 6281182కు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు కాల్ చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా ప్రజలతో మాట్లాడి ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# పార్టీ కోసం పనిచేసే వారందరికీ పదవులు తప్పనిసరి

**- వనపర్తికి అదనంగా 2 వ్యవసాయ మార్కెట్ యార్డులు, 5 సింగిల్ విండోలు మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం**



రేవల్లి, మార్చి 11 (జనంసాక్షి) పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పదవి బాధ్యతలో ఉంటారని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకూడదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల కమిటీల ఏర్పాటుతో భాగంగా బుధవారం రేవల్లి, ఏదుల గోపాల్ పేట్ మండలాలలో నిర్వహించిన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారుల్లోకి వచ్చాక పునపర్తి నియోజకవర్గానికి రెండు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులు, 7 సింగిల్ విండో సంఘాలను సైతం మంజూరు చేసిందని వనపర్తి తూడి మేఘారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పదవుల్లో గ్రామ అధ్యక్షుడి పదవికి అధిక ప్రాముఖ్యత ఉంటుందని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ అధ్యక్షులను నూతనంగా నియమిస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ, జెండా మోసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ పదవులు తప్పకుండా దక్కుతాయని, కొందరికి పార్టీ పదవులు దక్కితే మరికొందరికి నామినేటెడ్ పదవులు మరికొందరికి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి, ఉపసర్పంచ్, సింగిల్ విండో లాంటి పదవులలో తప్పకుండా సముచిత స్థానం కల్పించనున్నట్లు వారు చెప్పారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో , ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, కౌన్సిలర్ల, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని రానున్న రోజుల్లో సైతం ప్రతిపక్షాలు చేసే ప్రతి పనిని తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని వారు సూచించారు. నూతనంగా ఏర్పాటైన ఏదుల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడి నియామకం కోసం ఆశావాకుల నుంచి వారు పేర్లను సేకరించారు. త్వరలో మండల కమిటీ ని ప్రకటించనున్నట్లు వార్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వైశాల్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, చీర్ల జనార్ధన్, న్యాయవాది తిరుపతయ్య, మాజీ జెడ్పిటిసి రాజేందర్ రెడ్డి, గోపాల్పేట మండల యూత్ అధ్యక్షులు యాదగిరి, ఏదుల మండల నాయకులు సుఖేందర్ రెడ్డి, గోపాల్పేట మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు జానకి రాములు, ఆయా గ్రామాల్లో సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

## - పేటలో ప్రహరీ క్లబ్ అవగాహన విజయవంతం

నారాయణపేట మార్చి 11 (జనం సాక్షి) : సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రహరీ క్లబ్ సభ్యులకు మాద కద్రవ్యాల దుర్వినియోగ నివారణపై నిర్వహించిన జిల్లా స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం బుధవారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా పోలీస్ విభాగంలోని ఈగల్ విభాగం సహకారంతో నిర్వహిం చారు. 2025 సంవత్సరానికి సంబంధిం చిన ఎస్ ఎం డి పి రిపోర్ట్‌లో కేసులు నమోదు అయిన పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపిక చేసిన 20 పాఠశాలల నుండి ప్రహరీ క్లబ్ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

**డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన**

ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ శిరీష విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, ఆరో గ్యంపై మరియు భవిష్యత్తుపై వాటి దుష్ప్రభావాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని, విద్యార్థుల చదువు, జీవిత లక్ష్యాలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. స్నేహితుల ప్రభా వం లేదా ఆసక్తి వల్ల డ్రగ్స్‌కు అలవాటు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మంచి స్నేహి తులను ఎంచు కోవడం, సమయాన్ని సద్వి నియోగం చేసుకోవడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సన్నిహితంగా ఉండడం ద్వారా డ్రగ్స్ నుండి దూరం గా ఉండవచ్చని సూచించారు.

**పోలీస్ శాఖ వ్యూహాలపై సూచనలు**

ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదకద్ర వ్యాల నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరిం చారు. పాఠశాల స్థాయిలో డ్రగ్స్ నివారణకు అనుసరించాల్సిన వ్యూహాలను వివరించి, అనుమానా స్పద పరిస్థితులు గమనించి నప్పుడు వెంటనే ఉపాధ్యా యులకు లేదా పోలీసులకు తెలియజేయాలని విద్యా ర్థులకు సూచించారు.

**ప్రహరీ క్లబ్‌ల పాత్ర కీలకం**

ఏఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి అలవాట్లు పెంపొందించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. డ్రగ్స్ వంటి చెడు అలవాట్లు వ్యక్తి ఆరో గ్యం, చదువు, కుటుంబ భవిష్యత్తును దెబ్బతీస్తాయని తెలిపారు. విద్యార్థులు తమ సమయాన్ని చదువులు, క్రీడలు , సృజనాత్మక కార్యక్రమాలలో వినియోగించుకోవాలని సూచించా రు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్‌లు విద్యా ర్థులను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెప్పారు.

**విద్యార్థులే మార్పుకు దూతలు :**

సీఎంఓ రాజేందర్ కుమార్ మాట్లాడుతూ మాదకద్ర వ్యాల నివారణలో విద్యా ర్థుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రహరీ క్లబ్ సభ్యు లు తమ పాఠశాలల్లో ఇతర విద్యార్థులకు కూడా అవగా హన కల్పించేలా ముం దుండాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి పని చేస్తే పాఠశాలల్లో ఆరో గ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.

**డ్రగ్ నిర్మూలన ప్రతిజ్ఞ :**

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రా లు అందజేశారు. చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయు లు అందరూ కలిసి డ్రగ్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని ఏఎంఓ విద్యా సాగర్, సీఎంఓ రాజేందర్ కుమార్ సమన్వయం చేసి నిర్వహించారు.

# నేడు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

మాగనూర్ (జనం సాక్షి):
మాగనూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు నేడు అనగా తేదీ 12.03.2026 సమయము ఉదయం 10:00 గంటలకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లను చెక్కులను తీసుకొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఎమ్మార్వో ఒక ప్రకటనలో తెలిపారు.

# రాయచూర్ బంద్ నేపథ్యంలో వాహనాల మళ్లింపు : సీఐ



కృష్ణ, మార్చి 11 (జనం సాక్షి):
జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు కర్ణాటక రాష్ట్రంలోని 39 రాయ చూర్ జిల్లాలో రిజర్వేషన్ల కోసం కొనసాగుతున్న బంద్ నేపథ్యంలో తెలంగాణ--కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల ద్వారా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాయచూర్ వైపు వెళ్లే వాహనాలను కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని టై రోడ్ జంక్షన్ వద్ద నిలిపి యాద్గిర్ వైపు మళ్లిస్తూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బంద్ కారణంగా రాయచూర్ వైపు ప్రయాణించే వాహనాలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణం చేయాలని సూచించారు. రాయచూర్ వైపు వెళ్లాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు అక్కడే బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ బందోబస్తులో ఎస్సైలు ఎస్.ఎం. నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, రేవతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో కూరగాయల సాగు అద్భుతం శాసన పల్లి గ్రామం

## వ్యవసాయ అధికారి దివాకర్



నారాయణపేట మార్చి11(జనం సాక్షి):
వేసవి కాలంలో నారాయణపేట జిల్లా శాసన పల్లి గ్రామంలో కూరగాయల సాగు అద్భుతంగా జరుగుతుందనీ వ్యవసాయ అధికారి దివాకర్ అన్నారు. గ్రామంలో అందరు రైతులు నారాయణపేట పట్టణం సమీపంగా ఉన్నందున కూరగాయల సాగు అధికంగా శాసన్ పల్లి గ్రామంలో విస్తరించడం ప్రతి రైతు బోరు బావులున్న రైతులు టమాటా వంకాయ మిరపకాయ ఆకుకూరలు బీరా బెండ సాగుకు ప్రాధాన్యత నిచ్చి ప్రతిరోజు కూరగాయల మార్కెట్ కు తాజా కూరగాయలు అందిస్తున్నరని అన్నారు. బుధవారం ఆయన శాసనపల్లి గ్రామం సందర్శించారు. ప్రతి పొలంలో కూరగాయలను చూసి వంకాయ తోటలో సస్యరక్షణ భాగంగా పురు గులు రాకుండా ముందు దృష్టి పెట్టి మందులు పిచికారి చేయాలనీ సూచిం చారు. తోటను ఆరోగ్యంగా కాపాడాలి ఈ తోట సంవత్సరం వరకు పంట పండుతుంది రక్షించుకుంటే మంచి లాభంగా ఆర్థికంగా బాగుంటుందని తెలిపారు. కూరగాయల సాగుకు శాసనపల్లి భూములు చాలా అనుకూ లంగా ఉన్నవనీ వేసవికాలంలో మంచి దిగుబడినిచ్చే రకాలు మొక్కలు ఎన్నుకొని నాటుకోవాలన్నారు. అధిక దిగుబడి నిచ్చే పంటలు పండించి ఆర్థికంగా బాగుండాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి రోజు ఆర్థికంగా లాభం రావాలంటే కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ కిసాన్ సంగం అధ్యక్షులు గణప శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కొండాపూర్ మార్చి 11 జనం సాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం హీరోపరిపాలన దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా నవదీప్, ఎంఈఓ గా నవ్యశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా మైత్రి, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజాక్షి, ఉపాధ్యాయులు శేఖర్ గౌడ్, దామోదర్, మల్లేశం,గణపతి, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

వెల్దుర్తి మార్చ్ 11 జనం సాక్షి
వెల్దుర్తి మండల కేంద్రంలోని అంగడిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం బుధవారం జరుపుకున్నారు పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు తమ తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పాఠాలు బోధించారు డీఈవోగా రిత్విక ఎంఈఓ గా దీక్షిత హెచ్ఎం గా సాత్విక ప్రధానోపాధ్యాయులుగా శివకుమార్లు పి ఈ టి గా లక్ష్మి విధులు నిర్వహించారు ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన పెంచుకోవడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి తెలిపారు.



# 12న ప్రజా ప్రతినిధుల శిక్షణ

## అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్

వనపర్తి బ్యూరో మార్చ్ 11 జనం సాక్షి
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ మార్చి 12న నిర్వహించబోయే సర్పంచులు, కౌన్సిలర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, సర్పంచులు గురువారం స్థానిక కళ్యాణ సాయి గార్డెన్‌లో నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బుధవారం మున్సి పల్ చైర్ పర్సన్ మాధవి, జడ్పీ సిఈఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి.పి. ఒ రఘునాథ్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల చైర్ పర్సన్ లు, వైస్ చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు గురువారం నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరవుతారని, వారికి శిక్షణతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వచ్చిన ప్రజా ప్రతినిధులకు మంత్రులు, శాసన సభ్యులు, జిల్లా అధికారులు అవగాహన కల్పిస్తారని ఇట్టి కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక, తాగునీరు, మధ్యాహ్న భోజనం, ఎల్. ఈ.డి స్క్రీన్, ఫోటో ఎక్సిబిషన్ ఏర్పాటు వంటి చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



# మత్తు పదార్థాలపై అవగాహన

**1908 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి**

**జిల్లా అడిషనల్ ఎస్ పి ఎస్ మహేందర్**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) : డిస్టిక్ లెవెల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆన్ డ్రగ్ అబ్యూస్ ఫర్ ప్రహరీ క్లబ్ స్టూడెంట్ మెంబర్స్ కొరకు మెదక్ జిల్లా డైట్ కళాశాల హవేలీ ఘనాపూర్ యందు బుధవారం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిక చేయబడిన 15 ప్రభుత్వ, ఐదు ప్రైవేటు పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ప్రహరీ క్లబ్‌ని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని, పాఠశాల 100 మీటర్ల పరిధి లోపల ఎవరు కూడా మత్తు పదార్థాలు విక్రయించకూడదని అలా ఎవరైనా విక్రయించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఇలా సమాచారం ఇచ్చినటువంటి వ్యక్తుల వివరాలు ఎవరికీ తెలియని తెలిపారు. సిసిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈగల్ ఫోర్స్/ నార్కోటిక్స్ విభాగం గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. గంజాయి గానీ కల్తీకల్లు గానీ ఇతరత్రా మత్తుపదార్థాలు, విద్యార్థుల ఆలోచన విధానాన్ని ఏ విధంగా ప్రభావం చూపెడు తున్నది, విద్యార్థులు వెసన పదార్థాలైన మత్తు పదార్థాలకు బానిసలవుతూ జీవితం ఎలా నాశనం చేసుకుంటున్నారని వివరించారు. కార్యక్రమానికి విచ్చేసిన అందరి చేత మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు . సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ నవీన్ పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలై జేషన్ ఆఫీసర్ రాజు కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ప్రభాకర్, పుష్ప వేణి, రేణుకాదేవిలు వ్యవహరించారు.

# కలెక్టర్‌ను కలిసిన సుహాసిని రెడ్డి



నర్సాపూర్, మార్చి 11 (జనం సాక్షి) : మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్‌ను బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగిందని అన్నారు నియోజక వర్గంలోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ ను సుహాసిని రెడ్డి కోరారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.

# సులబ్ కాంప్లెక్స్ పైపులైన్ పలిగి వెదజల్లుతున్న దుర్వాసన

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు సిబ్బంది**



చేర్యాల మార్చి 11 (జనంసాక్షి) : చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ లో ఉన్నటువంటి సులబ్ కాంప్లెక్స్ సంబంధించిన పైపులైన్ పలిగి దుర్వాసన వెదజల్లుతుంది. పట్టణ పరిధిలో 12వ వార్డుకు సంబంధించి నీళ్ల ట్యాంక్ ఆవరణంలో పిచ్చి మొక్కలతో నిండిపోయిన మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సులబ్ కాంప్లెక్స్ పైప్ లైన్ సరిచేసి మురికి నీరు పోయేటట్టు దుర్వాసన రాకుండా చర్యలు తీసుకొవలని, రాత్రి పూట అంగడి బజారులో నిలబడాలంటే విపరీతమైన దోమలతో ఇబ్బందిగా ఉండి, చిన్న వర్షం కురిసిన అంబేద్కర్ సర్కిల్లో వాటర్ తో నిండి మూడు నాలుగు రోజులు ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయని వెంటనే మున్సిపల్ కమిషనర్ వీటిపై చర్యలు తీసుకొవాలని చేర్యాల పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పెద్దమ్మగడ్డ పాఠశాలలో స్వయం సపరిపాలన దినోత్సవం



**విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

చేర్యాల మార్చి 11 (జనంసాక్షి) : చేర్యాల మండల కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ ప్రాథమిక పాఠశాలలో స్వయం సంపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు తరగతుల వారీగా పాఠ్యాంశాలను చక్కగా బోధించారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఎంఈఓ గా సాహిత్య, హెచ్‌ఎంగా సాత్విక, పలువురు ఉపాధ్యాయులు, పీఈటీగా బాధ్యతలు నిర్వర్తించారు. అనం తరం ప్రధానోపాధ్యాయురాలు టీ. రాధ బాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ, కౌన్సిలర్ కమలాపురం గీతాంజలి హాజరై బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ హస్మిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంపి లాడ్స్ ద్వారా 2.40 లక్షల నిధులు మంజూరు

**– జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్**

నర్సాపూర్, మార్చి 11 (జనం సాక్షి) : భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యం లో బుధవారం నర్సాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మెదక్ జిల్లాకు ఎంపీ లాడ్స్ ద్వారా 2.40 లక్షల రూపాయలను సీసీ రోడ్డు పలు గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధులను కేటాయించడం జరిగిందని అందులో భాగంగా చాలా గ్రామాలలో అంగన్వాడి భవనాలు, మహిళా భవనాలు, స్కూల్ కాంపౌండ్ వాల్ లకు నీటి కొరత ఉన్న చోట బోర్ల కోసం కూడా నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి కోసం నిధులు ఇచ్చినందుకు గాను ఎంపీ రఘునందన్ రావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసని సురేష్ ఓ బి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ మండల అధ్యక్షులు నీలి నగేష్ పడిగే దాసు పెద్దపులి రవి నగేష్ గౌడ్ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మదాస్ రాణి జిల్లా నాయ కులు మండల ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికపై యువకుడి అత్యాచారయత్నం

శివ్వంపేట, మార్చి 11 జనంసాక్షి : ఓ మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించి, అత్యాచార ప్రయత్నం చేసిన యువకుడిపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసి యువకుడిని రిమాండ్‌కు తరలించిన సంఘటన శివ్వంపేట మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామానికి చెందిన చేగూరి ఆంజనేయులు గౌడ్ అదే గ్రామానికి చెందిన 9 ఏళ్ల బాలికతో దాగుడు మూతలు ఆడుదాం అని చెప్పి వాళ్ళ అమ్మమ్మ వాళ్ల ఇంటికి తీసుకెళ్లి బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, అత్యాచార యత్నం చేయడంతో ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి విచారణ చేపట్టి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని బుధవారం నర్సాపూర్ కోర్టులో హాజరు పరిచి సంగారెడ్డి జైలుకు తరలించినట్లు స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి పేర్కొన్నారు.


# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పాపన్నపేట, మార్చి 11 (జనంసాక్షి) : విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ పాఠశాలలో సందడి నెలకొంది. బుధవారం రామతీర్థం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆరు, ఏడవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. కలెక్టర్‌గా కార్తీక్, డీఈఓగా వర్షిత్, ఎంఈఓగా అఖిల, ప్రధానో పాధ్యాయురాలుగా దుర్గామణి,ఉపాధ్యాయులుగా అక్షయ,కీర్తన, ప్రవీణ్, రాంచరణ్, శైలజ,నవనీత, కృష్ణసాయి,పిఇటిగా చరణ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఈకార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యెల్లం,ఉపాధ్యాయులు స్వప్న,దివ్య,సంగీత,నాగరాజు పర్యవేక్షించారు.

# వేలం ఆదాయం రూ. 4.15 లక్షలు

పాపన్నపేట, మార్చి11 (జనంసాక్షి) : బహిరంగ వేలం ద్వారా రూ. 4.15 లక్షలు ఆదాయం వచ్చినట్లు పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం గాజుల గూడెం గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన 237 ట్రాక్టర్ల ఇసుకను వేలం వేయగా గ్రామానికి చెందిన ప్రతాప్ గౌడ్ అత్యధికంగా వేలం పాట పాడి రూ. 4.15.935 లకు దక్కించుకున్నారు. రెవెన్యూ సిబ్బంది సత్తు స్వామీ తదితరులు ఉన్నారు.





## ఎన్.జి.సి సీడ్ బాల్స్,మట్టి కుండల తయారీపై విద్యార్థులకు అవగాహన

మల్దకల్ మార్చి 11(జనంసాక్షి)
పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు పియం శ్రీ మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో బుధవారంవిద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీడ్ బాల్ తయారీ విధానంపై అవగాహన కల్పించారు. మట్టి కుండల తయారీ కేంద్రాన్ని సందర్శించి వాటి తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సీడ్ బాల్స్ తయారు చేసే పద్ధతి,వాటి ద్వారా చెట్ల పెంపకం ఎలా సాధ్యమవుతుందో వివరించారు.అలాగే సంప్రదాయ పద్ధతిలో మట్టి కుండలను తయారు చేసే విధానాన్ని చెర్ల గార్లపాడులోని కుండల తయారీ కేంద్రాన్ని చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్,లోకేశ్వరి,ప్రశాంతి, పద్మ,రమణమ్మ,గీత, పాఠశాలఎకో క్లబ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ హాస్టల్లో ప్రత్యేక వైద్య శిబిరం



రేవల్లి, మార్చి 11 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమ వైద్యులు, మండల వైద్య అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం రేవల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో ఏర్పాటు చేశారు. విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్త్రీ వ్యాధి నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు పాల్గొన్నారు రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమ వైద్యాధికారి డా. అనిత, డా. కిషోర్, పిడియాట్రిక్ డా. శరత్ చంద్ర, గైనకాలజిస్ట్ డా. శిరీష, డెంటిస్ట్ డా. మాధవి, రేవల్లి ప్రభుత్వ కంటి వైద్య నిపుణుడు డా. పవన్ కుమార్ రెడ్డి, జనరల్ పిజిషియన్ డా. మనీష, పర్మాసిస్ట్ శివకుమార్, కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమఇసుక రవాణాచేస్తున్న ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

### - ఎస్సై మాధవరెడ్డి



కల్వకుర్తిరూరల్,మార్చ్ 11,(జనంసాక్షి):- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామగిరి నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న తెలకపల్లి మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన కనుకు శివ ట్రాక్టర్ తో అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా కల్వకుర్తి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.ఎంతటి వారైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని, ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

## క్రీడలకు పుట్టినిల్లు వనపర్తి

### మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్

వనపర్తి బ్యూరో మార్చి 11 జనం సాక్షి
తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తూ ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగే విధంగా ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి ప్రాంతానికి చెందిన కొత్త కాపు శివసేన రెడ్డి ఈ రాష్ట్రంలో క్రీడారంగానే బలోపేతం చేస్తున్న తరుణంలో ముఖ్యంగా వనపర్తిలో ఇప్పటికే విద్యాపర్తి గా పేరుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో స్పోర్ట్స్ చైర్మన్ కృషి వల్ల వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గం క్రీడా రంగానికి పుట్టిన ఇల్లుగా మారిందని అన్నారు. ఇప్పటికే హాకీ క్రీడలతో పాటు క్రికెట్, సెపక్తక్రా, ఫుట్బాల్ క్రీడలతోపాటు అనేక జాతీయస్థాయి జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించిన ఘనత వనపర్తికి దక్కిందని అన్నారు. విద్యతోపాటు క్రీడా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగిన నిధులను కేటాయిస్తూ ప్రోత్సహిస్తున్నాడని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల లో నైపుణ్యత సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో జిల్లాలోని 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్



మధుసూదన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శారద బ్రహ్మచారి తో పాటు వనపర్తి జిల్లా విద్యాధికారి తో పాటు విద్యాశాఖ అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలనను పరిశీలించిన కలెక్టర్



కల్వకుర్తిరూరల్,మార్చ్ 11,(జనంసాక్షి):- నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ బుధవారం సందర్శించారు.కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ తో ఆయన సమావేశమై పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి సమీక్ష నిర్వహించారు.అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన వివిధ రకాల వస్తువులను పరిశీలించారు.
త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీరథ ద్వారా పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన నీటినే సరఫరా చేయాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన కల్వకుర్తిలోని 60 ఎం.ఎల్.డి సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించారు.నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.
మహిళల సృజనాత్మకతకు కలెక్టర్ ప్రశంసలు
మహిళలు తమలోని సృజనాత్మకతను పదును పెట్టి వినూత్న ఉత్పత్తుల తయారీ ద్వారా ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆకాంక్షించారు.కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయం అస్మికంగా సందర్శించిన ఆయన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు.మున్సిపల్ కార్యాలయంలో మెప్మా మహిళల సంఘాల ఆధ్వర్యంలో వేస్ట్ మెటీరియల్ తో తయారు చేసిన వస్తువులను సందర్శించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ షానవాజ్ ఖాన్ ,మున్సిపల్ కౌన్సిలర్లు,అధికారులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



వెల్దండ మార్చి 11 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రంలోని 3వ వార్డులో ఈజీఎస్ ద్వారా 5 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణా నికి బుధవారం సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట య్య గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తమ లక్ష్యం అన్నారు. గ్రామంలో సిసి రోడ్ల ద్వారా మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. గ్రామ అభివృ ద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామ ంలో నెలకొన్న సమస్యలను క్రమానుగతంగా పరిష్క రిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పం చ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ కవిత రమేష్, మారేపల్లి శ్రీను, రేవల్లి మానస రాజు, సిర్సనగండ్ల శేఖర్, గోసుల కొండయ్య, రంగనాథం మల్లేశ్వరి, జంగిలి ఆనంద్, పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, వాణి పురుషోత్తం చారి, రాఘవరెడ్డి, నాయకులు పుల్లయ్య, రషీద్, హమీద్, మంగళగిరి శ్రీను, మాడుగుల శంకర్, రవికుమార్, రాజు, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయికి ఎంపిక పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

అడ్డాకుల మార్చి 11, (జనం సాక్షి) బుధవారం జిల్లా కేంద్రం కలెక్టరేట్ భవనంలో జిల్లా స్థాయి మోడల్ యునైటెడ్ నేషన్ కార్యక్రమంలో అడ్డాకుల పిఎంశ్రీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త పాల్గొన్నారు. ఆస్ట్రేలియా దేశం తరఫున ప్రతినిధిగా కీర్తన పాల్గొని రీనాబుల్ రిసోర్స్ అంశంపై ప్రసంగించగించారు. గ్రీసు దేశం తరఫున ప్రతినిధిగా జయశ్రీ పాల్గొని అభివృద్ధి చెందుతున్న దేశాలపై వాతావరణ మార్పులు అనే అంశంపై ప్రసంగించింది. ఈ సందర్భంగా జయశ్రీ గ్రీక్ దేశం తరఫున ప్రతిపాదించిన తీర్మానం మోడల్ యునైటెడ్ నేషన్ ఓటింగ్లో మెజార్టీ దేశాలు సమ్మతి తెలిపి ఆమోదించాయి. కీర్తన పునరుత్పాదక వనరులు అనే అంశంపై ఆస్ట్రేలియా దేశం తరఫున ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడా మెజార్టీ దేశాలు ఓటింగ్లో పాల్గొని ఆమోదించడంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జయశ్రీ, కీర్తనలను న్యాయ నిర్ణీతలు రాష్ట్రస్థాయిలో జరిగే మోడల్ యునైటెడ్ నేషన్ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు ప్రకటించారు. వారికి ప్రశంసా పత్రాలు, మెమొంటోల్లను ప్రధానం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆంగ్లంలో మంచి ఉచ్చరణతో మాట్లాడడాన్ని చూసి ప్రశంసించారు. విద్యార్థినీలకు గైడ్ గా వ్యవహరించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జుర్రు నారాయణ యాదవ్ ని న్యాయ నిర్ణీతలు అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. డిఇఓ ప్రవీణ్ కుమార్, ఏఎంవో దూకుడు శ్రీనివాస్, సాంఘిక శాస్త్రం ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రతంగపాణి రెడ్డి, సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్ వివిధ పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే ఉన్నత శిఖరం

కౌడిపల్లి మార్చ్ 11, (జనంసాక్షి) విద్యతోనే ఉన్నత శిఖారాలు అధిరోహించవచ్చునని వక్తలు అన్నారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, జిల్లా యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువనేత కౌడ శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత దేవి, ఉపాధ్యాయ బృందం కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, లను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజ్, వార్డు సభ్యులు దేవేందర్, రాగుల భూమయ్య పటేల్, యువ నాయకులు వెంకటేష్ గుప్తా, కుర్మ లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



సంగారెడ్డి, మార్చి 11 (జనం సాక్షి) తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, గ్రామ పంచాయతీల సర్పంచులు మరియు మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లకు ఒక రోజు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా 06.03.2026 నుండి 12.06.2026 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు ఆ కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం, ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఒరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఒరియంటేషన్ కార్యక్రమం మార్చి 12న (గురువారం ) ఉదయం 10:00 గంటలకు కంది లోని ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, గ్రామ పంచాయతీల సర్పంచులు, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఆటో ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

మొగుడంపల్లి, మార్చి 11(జనం సాక్షి ) మండల పరిధిలోని గౌసాబాద్ గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం గౌసాబాద్ గ్రామానికి చెందిన రామ్ రెడ్డి తన ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్తుండగా ఎదురుగా అతివేగంగా వచ్చిన ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామ్ రెడ్డి తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## 13న జాబ్ మేళా

సంగారెడ్డి, మార్చి 11 (జనం సాక్షి)
డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ తయారీ యూనిట్, జహీరాబాద్ లో ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 13న ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిం చనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా 800కు పైగా ఖాళీలను ట్రెయినీ, అప్రెంటిస్ పోస్టుల ద్వారా భర్తీ చేయనున్నారని వెల్లడించారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా ఉత్తీర్ణత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన యువత తమ విద్యా ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు,బయోడేటా,ఇతర అవసరమైన ధ్రువ పత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఆయన కోరారు.



## ముస్లాపూర్ పంచాయతీని సందర్శించిన జెడ్పీ సీఈఓ

అల్లాదుర్గం మార్చి 11 (జనంసాక్షి )
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామ పంచాయతీని బుధవారం జెడ్పీ సీఈవో ఎల్లయ్య సందర్శించారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత గురించి వివరించారు కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఇన్చార్జి ఎంపీడీఓ ,ఎన్ చంద్రశేఖర్, గ్రామ సర్పంచి పడిగే జ్యోతి, ఉప సర్పంచ్ రమేష్ , నాయకులు ప్రకాష్ ,మల్లేశం, పంచాయతీ కార్యదర్శి నాగరాజ్ పాల్గొన్నారు

# బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శులు



శివ్వంపేట మార్చి 11 జనంసాక్షి : మండల పరిధిలోని కొత్తపేట, పాంబండ గ్రామాలకు కొత్త పంచాయతీ కార్యదర్శులుగా జీ. గోపి, ఎం. శివకుమార్ లు బుధవారం మండల కేంద్రమైన శివ్వంపేట ఏంపిడివో కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. వీరు స్పోర్ట్స్ కోటాలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఎంపిక కాగా మండల పరిధిలోని పాంబండ గ్రామానికి గోపిని, కొత్తపేట గ్రామా నికి శివకుమార్ లను కేటాయించినట్లు మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

# మెదక్ పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

మెదక్, మార్చి 11( జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 21, 22, 23 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ను నిర్వహించారు . తదుపరి పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద గల పబ్లిక్ టాయిలెట్ ను మున్సిపల్ కమిషనర్ తనిఖీ చేసి అక్కడ కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయటకు మున్సిపల్ ఏఈ ని ఆదేశించారు.
పబ్లిక్ టాయిలెట్ పరిసరాలలో శుభ్రం చేయడం జరిగింది. పట్టణంలోని వివిధ హోటళ్లను, రెస్టారెంట్లను తనిఖీ చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలు నిల్వ ఉంచరాదని, ప్లాస్టిక్ వాడకూడదని ఆదేశించడం జరిగింది. పై వార్డులలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో గౌరవ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు , వైస్ చైర్ పర్సన్ దొంతి నరేష్ గౌడ్ , వార్డు కౌన్సిలర్స్ ఇతర నాయకులు, మున్సిపల్ కమిషనర్ , శానిటేషన్ సిబ్బంది, ఆర్ పి లు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.



## అసైన్డ్ భూమి ఆక్రమణకు అడ్డుకట్ట

**సిమెంట్ పలకలు ధ్వంసం చేసిన రెవెన్యూ అధికారులు**



హత్నూర, మార్చి 11 (జనం సాక్షి) మండలంలోని తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 57లో ఆక్రమణకు గురవుతున్న అసైన్డ్ భూమికి రెవెన్యూ అధికారులు చెక్ పెట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన సిమెంట్ పలకలను తొలగించారు. గ్రామానికి చెందిన కొంతమంది నిరుపేదలకు కేటాయించిన స్థలంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏడేళ్ల క్రితం 8గుంటల స్థలాన్ని కొనుగోలు చేశారు. అయితే ఆ స్థలం చుట్టూ సిమెంట్ పలకలను కంచెగా వేసి గేట్లను ఏర్పాటు చేశారు. అందులో నిర్మాణాలు చేపట్టేందుకు ఇటీవల అందులో బోరు బావి తవ్వించాడు. దీంతో స్థానికులు ఆ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పై అధికారుల ఆదే శాల మేరకు డిప్యూటీ తహశీల్దార్ కరుణాకర్ రావు, ఆర్ఐ రాహుల్, జిపిఓలు సత్యనారాయణ, సాయికుమార్‌లు బుధవారం అక్కడికి చేరుకుని పలకలను ధ్వంసం చేశారు.

## కంటివైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి



జోగిపేట మార్చి11( జనం సాక్షి) అందత్వ నివారణ కోసం ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి అన్నారు. శంకర్ నేత్రాలయ ( మేసు) హైదరాబాద్, దామోదర్ రాజనర్సింహ ఆరోగ్య శాఖ మంత్రి, శంకర్ నేత్రాలయ (యూఎస్ఏ) వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగు నింపడానికి నేత్ర శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని వారం రోజులపాటు జరిగే ఈ శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొని పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు, డాక్టర్లు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, డాకూరిశంకర్, నాని, పిట్ల లక్ష్మణ్, అల్లి శ్రీకాంత్ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు జి కృష్ణ, జి శ్రీనివాస్ , నందు ,మధు, యాదగిరి, అనిల్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ సాగర్‌లో జొన్న పంటల సందర్శన



పుల్కల్, మార్చి 11( జనం సాక్షి) ( ఎన్ ఎఫ్ ఎస్ ఎం )జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద బుధవారం లక్ష్మి సాగర్ లో జొన్న పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు సందర్శించారు. గ్రామంలో బుధవారం ఉదయం 10 30 గంటలకు జొన్న పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నిర్మల్, మండల వ్యవసాయ అధికారి చైతన్య, వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ హాజరై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా వరి పంటలే కాకుండా ఇతర పంటలపై రైతుల దృష్టి సారించాలన్నారు. యూరియా ఎక్కువ మోతాదులో వేయకూడదని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సేనాపతి, ఉపసర్పంచ్ చాంప్లా నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ అందజేత

తెలకపల్లి, మార్చి 11, (జనం సాక్షి): మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడికోల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువజన నాయకులు దేశామోని ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల పట్ల పలు సూచనలు మెలకువలు సూచన ప్రాయకంగా తెలియజేశారు. క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన పాటలను ఆత్మ విమర్శ చేసుకొని సమయపాలన పాటించి పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కొనసాగాలని ఆయన అన్నారు. అట్లాగే ప్రధాన ఉపాధ్యాయులు జి నరహరి మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన సమాచారం సదుపాయాలు పరీక్షలో అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని విద్యార్థిని విద్యార్థులు కావలసిన విషయాలను తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పాత్రికేయులు అవుట వెంకటస్వామి , సీనియర్ ఉపాధ్యాయులు బచ్చన్న, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బాలయ్య, చంద్రశేఖర్, సత్యనారాయణ పుష్పలత వీరోజి కృష్ణయ్య, ఇందిరా కుమారి అఖిలేశ్వర్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి-ఉపాధ్యాయ సంక్షేమం కోసం కృషి చేసే సంఘం పీఆర్‌టియు

**- మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్**



కృష్ణ, మార్చి 11 (జనం సాక్షి ):విద్యార్థి ఉపాధ్యాయుల సంక్షేమంకోసం పి ఆర్ టి యు టిఎస్ సంఘం పని చేస్తుందని మండల విద్యాధికారి నిజాముద్దీన్అన్నారు.బుధవారం కృష్ణ మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పి ఆర్ టి యు కృష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో 67 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ చేతుల మీదుగా మండల అధ్యక్షులు దండు శేఖర్,ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్,జిల్లా కార్యదర్శి పి రాఘవేంద్ర,అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, కార్యదర్శి వి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జి నాగరాజు, రంగారావు,టి రేణుక, రేణుక దేవి, అర్చన, లక్ష్మి, గోపాల్ తదితరులు విద్యార్థులకు పరిక్ష ప్యాడ్లు పంపిణీ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వంద ఉత్తీర్ణత సాధించా లని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పీ ఆర్ టి యు సంఘం అటు ఉపాధ్యాయుల ఇటు విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేసే అతి పెద్ద సంఘం అని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు పిఆర్‌టియు టిఎస్ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలకి మంత్రిగారి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ల పంపిణీ మాగనూరు మండలం అడవి సత్యవార్, పెగడబండ గ్రామాలకి బుధవారం రోజు మాగనూర్ మండలం అడవి సత్యవార్ సర్పంచ్ ఆనందమ్మ వారి అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల అడవి సత్కారం, పెగడబండ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు లకు మంత్రి వాకిటి శ్రీహరి వారి ఆదేశాలనుసారం ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాంరెడ్డి, మాగనూరు మండల బిజెపి మండల అధ్యక్షుడు జయేనాంద్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ, రెండు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల

మల్దకల్ మార్చి 11(జనంసాక్షి)మండల పరిధిలోని కుర్తిరావులచెర్వు గ్రామంలో బుధవారం గాలికుంటు వ్యాధినివారణ టీకాల నిర్వహించారు.మల్దకల్ మండల పశువైద్యధికారి డా!పి.వినయ్ కుమార్ , మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం,పశువు మేత తినకపోవటం,జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.ఈ వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరుచేసి చికిత్స అందంచాలి. ప్రతి రోజు నోటిని,గిట్టలని పోటాష్యామ్ పర్మాంగానేట్ లోషన్ తో కడగాలి,వ్యాధి సోకిన పశువుకు జొన్న సంకటి,జావా,వంటివి త్రాగిచాలి,పాడి పశువులలో ఈ వ్యాధి వలన పాలు తగ్గిపోవటం,చూడి పశువులు ఈసుకపోవటం, అపుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుంది.కాబట్టి గాలికుంటు వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని రైతులకు వివరించటం



జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా 85 తెల్లపశువులు 63 గేదెలకు గాలి కుంటూవ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భగవంతు,పశుఘన సహాయకులు యుగేందర్ రెడ్డి,సిబ్బంధి రామాంజనేయులు గ్రామస్తులు కిష్టప్ప,రవీందర్ రెడ్డి,రామన్ గౌడ్,ఆనందరాజు,దేవన్న,అగ్గి సంటెన్న,తదితరులు పాల్గొన్నారు.

## కన్న కూతురిపై అత్యాచారం చేసిన తండ్రికి 20 ఏళ్ల శిక్ష

వనపర్తి బ్యూరో మార్చి-11 జనంసాక్షి

కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో, నేరం రుజువవ్వడంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత బుధవారం నాడు కఠిన తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,తెలిపారు.

కేసు వివరాలు.. వనపర్తి జిల్లా పానగల్ మండలానికి చెందిన వల్లెపోలు కురుమయ్య ,తన సొంత కూతురుకు, బుక్కులు ఇప్పిస్తానని చెప్పి నమ్మించి, పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగాపురం గ్రామ సమీపంలో జూరాల కాల్వ వద్ద 3-05-2025 న మధ్యాహ్న సమయంలో తన సొంత కూతురిపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ విషయాన్ని బాలిక తన తల్లికి తెలియజేయగా, తల్లి తేది 07-05-2025 న పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి కేసు నమోదు చేయగా, కొత్తకోట సీఐ రాంబాబు గారు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు సేకరించడం, బాధితురాలి వాంగ్మూలం నమోదు చేయడం అవసరమైన చట్టపరమైన చర్యలు పూర్తి చేయడం జరిగింది.అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తరువాత కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,ఆదేశాల మేరకు సీఐ రాంబాబు, ఎస్సై యుగంధర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యం, కోర్టు కానిస్టేబుల్ సంజీవయ్య సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.

ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి,సమర్థవంతంగా వాదనలు వినిపించారు.కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడిపై నేరం నిరూపితమైందని నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన,పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సమాజాన్ని కుదిపేసే నేరాలకు పాల్పడిన వారిపై గౌరవ న్యాయస్థానం కఠిన శిక్షలు విధించడం ద్వారా నేరస్తుల్లో భయం నెలకొల్పుతోందని తెలిపారు. ఇలాంటి తీర్పులు సమాజానికి రక్షణ కవచం లాంటివి. నేరం చేయాలనే ఆలోచనకే నేరస్తుల్లో భయం కలిగించేలా న్యాయవ్యవస్థ వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో నేరాలకు పాల్పడిన వారిని చట్టం కఠినంగా శిక్షిస్తుందని, బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని, ఏ అన్యాయం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

## నేడు సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్లకు ఒక రోజు శిక్షణ

మహబూబ్‌నగర్ టౌన్ మర్చి 11(జనం సాక్షి):

జిల్లా కేంద్రంలో నేడు గురువారం (మార్చి 12) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమీపంలోని అనంత మారుతి గార్డెన్, ఫంక్షన్ హాల్ లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు,కౌన్సిలర్‌లు కార్పొరేటర్ల కు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించనున్న ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్ లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో



సమీక్షించి తర్వాత అనంత మారుతి గార్డెన్,పంక్షన్ హాల్ ను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఇంచార్జి డి.పి.ఓ,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డులు గ్రామ అభివృద్ధి పనులు కోసం నిధులు

**- ఎంపి లాడ్స్ ద్వారా 2.40 లక్షలు**

**- జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్**



నర్సాపూర్ మార్చి 11 (జనం సాక్షి)

భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మెదక్ జిల్లాకు ఎంపీ లాడ్స్ ద్వారా 2.40 లక్షల రూపాయలను సీసీ రోడ్డు పలు గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధులను కేటాయించడం జరిగిందని అందులో భాగంగా చాలా గ్రామాలలో అంగన్వాడి భవనాలు, మహిళా భవనాలు, స్కూల్ కాంపౌండ్ వాల్ లకు నీటి కొరత ఉన్న చోట బోర్ల కోసం కూడా నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి కోసం నిధులు ఇచ్చినందుకు గాను ఎంపీ రఘునందన్ రావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేష్ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, మండల అధ్యక్షులు నీలి నగేష్, పడిగే దాసు పెద్దపులి రవి నగేష్ గౌడ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మదాస్ రాణి, జిల్లా నాయకులు మండల ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ..

- ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలి
- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్



సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)
కాంగ్రెస్ పార్టీ దళితులకు పెద్దపీట వేసి వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని సిద్దిపేట కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 12 గురువారం రోజున కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్‌గా ఖమ్మంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం హైదరాబాద్ లోని గాంధీభవన్లో జరుగుతుందని.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నుండి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుట్ల యేసు ,కొత్తూరి నరహరి, ముత్యాల యాదగిరి, బొడ్డు బాలరాజు, పుట్ల ప్రసాద్, మందాల దాసు,బూరుగుపల్లి సర్పంచ్ బాలయ్య, బయ్యారం యాదగిరి,కృష్ణ,యాదగిరి, కృష్ణ, శ్రీను, తిరుపతి,మల్లయ్య శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు..

# మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహణ




మహబూబ్ నగర్ రూరల్ మార్చి 11(జనం సాక్షి):
విద్యార్థుల్లో అంతర్జాతీయ అవగాహన, నాయకత్వ లక్షణాలు, చర్చా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో మోడల్ యునైటెడ్ నేషన్స్ (వీఖచీ) ప్రోగ్రాం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 24 పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ప్రపంచ దేశాల ప్రతినిధులుగా పాల్గొని అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపారు. వాతావరణ మార్పు పర్యావరణ పరిరక్షణ, వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ రాజనీతిలో ఉపయోగించే చర్చా విధానాలు మరియు నిర్ణయ ప్రక్రియల గురించి విలువైన అనుభవాన్ని పొందారని తెలిపారు. జిల్లా విద్యాధికారి శ్రీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఉంటుందని మంచి నాయకులుగా ఎదగాలని సూచించారు. అదేవిధంగా అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటుగా ప్రపంచ సమస్యల పైన పూర్తి అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని తెలియజేయడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జరిగే మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ అస్రా ఖాద్రి,సాంఘిక శాస్త్ర పోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరతంగపాణిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ విష్ణువర్ధన్ గౌడ్, పాండురంగ, బాలవర్ధన్ రెడ్డి, వెంకటయ్య జుర్రు నారాయణ, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య శిబిరం

## ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్



కొల్చారం, మార్చి 11 (జనం సాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసరించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొల్చారం నందు బుధవారం వైద్య శిబిరము నిర్వహించడం జరిగిందనీ కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమేష్ తెలిపారు. వైద్య శిబిరానికి వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు డాక్టర్ శ్రేయ గైనకాలజిస్ట్, డాక్టర్ వైష్ణవి పిల్లల వైద్య నిపుణురాలు, డాక్టర్ రవళి కంటి నిపుణురాలు, డాక్టర్ వర్ష ఆర్థోపెడిక్ , డాక్టర్ రాఘవేందర్ జనరల్ ఫిజీషియన్ , డాక్టర్ రాజశేఖర్ డెంటల్ విచ్చేసి ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వివిధ గ్రామాలను వచ్చిన ప్రజలను అందర్నీ పరీక్షించి .ల్యాబ్ పరీక్షలు కూడా చేయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎవరికైనా ఇంకా సమస్యలు ఉంటే జి జి హెచ్ మెదక్ కు రిఫరల్ చేయడం జరిగిందన్నారు. 215 మందిని చూడడం జరిగిందనీ అన్నారు. క్యాంపును ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించి పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమేష్, ఎస్ మదన్మోహన్ ఎంపిహెచ్ఇఓ సూపర్వైజర్స్ మార్తా,యేసుమని, శాంతి కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారం చూపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## ఉచిత నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



వెల్దండ మార్చి 11 (జనంసాక్షి): వెల్దండ మండల పరిధిలోని శంకర్ కొండ తండాలో ఐక్యత పౌండేషన్ సహకారంతో టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బుధవారం ఉచిత తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు రూ.1 లక్ష 50 వేల రూపాయలతో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం, ప్రజలు కలుషిత నీరు తాగి అనారోగ్యం పాలు కాకుండా శుద్ధి చేసిన సురక్షితమైన నీరు తాగాలని, తన వంతు సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వాటర్ ప్లాంట్ గ్రామపంచాయతీ పరిధిలోని గన్య భగత్ తండా, సంద్రలగడ్డ మొదలగు తండాలకు తాగునీటి సమస్యకు పరిష్కారం తీరుతుందని అన్నారు. ఈ సందర్భంగా తండా ప్రజలు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ పరమేశ్వరి విజయ్, మాజీ సర్పంచ్ నారాయణ, పలుగు తండా సర్పంచ్ రమేష్ నాయక్, సభ్యులు కళ్యాణ్, గాన్సీరామ్, రఘు, బాలు, నేనావత్ పాండు, రవి ,గోపాల్ , రత్తి, బుజ్జిలతో పాటు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కొల్చారం, మార్చి 11 (జనం సాక్షి) :
కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలోని స్థానిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డీఈవోగా ఎంఈఓ గా ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి ఒక రోజు పాటు పాఠశాల నిర్వహణను చేపట్టారు. తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుల బాధ్యతలను ప్రత్యక్షంగా అనుభవించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతలను తెలుసుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఉపాధ్యాయుల వృత్తి గొప్పదనాన్ని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అవగాహన చేసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించడంతో పాటు పాఠశాల నిర్వహణలో కూడా చురుకుగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణతో పాటు ఉపాధ్యాయులు శ్వేతా రాణి, భాగ్యమ్మ, మాధవి, భవాని, సంపత్ రాజ్, చైతన్య, నిఖిత, సావిత్రి, ప్రవళిక తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజా పాలన అంటేనే ప్రగతి నివేదిక**



శివ్వంపేట మార్చి 11 జనంసాక్షి : ప్రజా పాలన అంటేనే తెలంగాణ ప్రభుత్వ నివేదిక అని 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ బుధవారం మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామాన్ని సందర్శించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, పారిశుద్ధ్య చెత్తా చెదారం తొలగింపు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామంలో ఉన్న ఓ హెచ్ ఆర్ వాటర్ ట్యాంకులను సందర్శించి, బ్లీచింగ్ పౌడర్ వేసి క్లీనింగ్ చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. అక్కడి నుంచి గ్రామానికి మంచినీటి సరఫరా చేసే పైప్ లైన్ లీకేజీలను కూడా ఆమె పరిశీలించి తక్షణమే మరమ్మతులు చేయించి, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఎంపీడీవో వారికీ సూచించారు.

## వీరన్నపేటలో ఎంపీపీఎస్‌లో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధన



చేర్యాల మార్చి 11 (జనంసాక్షి) : వీరన్నపేట గ్రామంలో బుధవారం ఎంపీపీఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. డీఈవోగా జి.అశ్విత్, డిప్యూటీ డీఈవోగా టి.ఉజ్వల్, ఎంఈఓగా కె.మన్విత్ హెచ్.యంగా పి.స్వరణ్ తేజ్, ఉపాధ్యా యులుగా సౌమ్య, ఐశ్వర్య,శ్రీనిధి, చైతన్య,అధిక బేగం హర్షవర్ధన్ వ్యవహ రించారు. అనంతరం పాఠశాల ప్రధా నోపాధ్యాయులు జంగిటి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్ గౌడ్, ఉప సర్పంచ్ బంగారిగల్ల కిరణ్,ఏపీసీ చైర్మన్ కవిత,గ్రామ వార్డు సభ్యులు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలన్నారు. అనంతరం 5వ తరగతి విద్యార్థులందరికి పరీక్ష ప్యాడ్లు స్వంతంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.యాదగిరి,కె ప్రభాకర్ రెడ్డి,పి.చంద్రమౌళి,జీవిత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు దళితులంటే చులకనా ? : ప్రజా సంఘాలు



జడ్చర్ల, మార్చి 11 (జనంసాక్షి): నాగసాల గ్రామానికి చెందిన దళిత యువకుడు పోలే బీమేష్ మృతి చెంది, మార్చురీలో శవాన్ని కుక్కలు పీక్కుతిన్న అమానవీయ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పందించకపోవడాన్ని ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. మంగళవారం జడ్చర్లకు వచ్చిన ఎమ్మెల్యే బీమేష్ కుటుంబాన్ని పరామర్శించకుండా వెళ్లడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం అంబేద్కర్ కళాభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజా సంఘాల, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేకు దళితులంటే అంత చులకనా అని, ఓట్లు వేసిన ప్రజల పట్ల కనీస మానవత్వం లేదా అని వారు నిలదీశారు. సారా తయారీపై మాట్లాడుతూ కాలక్షేపం చేయడం మానేసి, దిక్కులేని స్థితిలో ఉన్న బీమేష్ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, బి. కృష్ణ యాదవ్, పిట్టల మురళి, ఎడ్ల బాల వర్ధన్ గౌడ్, కరాటే శ్రీను, భీమ్ రాజ్, మహేష్, ఇంతియాజ్, శివ, లోకేష్ నాయక్ రంగయ్య, రాఘవేంద్ర చారి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అంబేద్కర్ కాలనీ ఉద్యోగస్తులు ఆర్థిక సహాయం

శ్రీరంగాపూర్ మార్చి 11 జనం సాక్షి

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీకి చెందిన రేపల్లె పుష్పలత గత నాలుగు రోజుల క్రితం పాము కాటుతో మృతి చెందడం జరిగినది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులకు దృశ్య శ్రీరంగాపూర్ మండలం అంబేద్కర్ కాలనీ ఉద్యోగస్తులు రాజకీయ ప్రజాప్రతినిధులు కాలంలో ఉన్నటువంటి ప్రతి ప్రతి ఒక్కరూ ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి జె రాము, కోశాధికారి అశోక్ ఆధ్వర్యంలో దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి ఓదార్చి వారి 11200 రూపాయలను ఆర్థిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జి ఎల్ల స్వామి మాజీ ఎంపీటీసీ, డి శ్రీనివాసులు,కే కృష్ణయ్య,ఆర్ సాయి కృష్ణ, కే ఎల్లయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## 22వ వార్డ్‌లో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, మార్చి 11 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణంలో విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల 22వ వార్డ్ పరిధిలో ఉన్న ప్రజలకు విద్యుత్ ఒత్తిడి తగ్గి మెరుగైన సరఫరా అందుతుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్ మాధవి రాజు, స్థానిక



ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇమ్యునైజేషన్ టీకా

– సర్పంచ్ కోడావత్ మంగమ్మ



లింగాల మార్చి 11 (జనం సాక్షి) : లింగాల: మండల పరిధిలోని అవుసలి కుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం అంబటి పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇమ్యునైజేషన్ టీకాలు వేసినట్లు గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గార్లపాటి పాండురంగం, పంచాయతీ కార్యదర్శి ఎస్ చంద్రయ్య, ఉపాధ్యాయులు కె హరికృష్ణ, రేష్మ బేగం, కల్పన, ఏఎన్ఎం వి పద్మ, ఆశా కార్యకర్త జి వరలక్ష్మి, కోడావత్ స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం



రాజోలి, మార్చి 11 (జనంసాక్షి) : రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి మధుబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు షుగర్, బిపి, గుండె పరీక్షలు, థైరాయిడ్ టెస్టులు ఉచితంగా చేస్తారని పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## కోర్టు ప్రాంగణంలో మహిళా దినోత్సవం

సంగారెడ్డి, మార్చ్ 11 (జనం సాక్షి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నీ కోర్టు ప్రాంగణంలో జరుపుకోవడం జరిగింది. 2026 థీమ్ – "గివ్ టూ గేయిన్ ": ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం "గివ్ టు గెయిన్" అనే ఇతివృత్తంతో (థీమ్ ) నిర్వహించబడింది. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని మహిళా సాధికారతకు సమాజం పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కే. జయంతి, జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి కృష్ణార్జున, ఫోక్సోకోర్టు న్యాయమూర్తి శ్రీలేఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ బి.సౌజన్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అనిత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. ధనలక్ష్మి, కోర్టు మహిళా సిబ్బందులు కోర్టు అధికారులు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన మండల అధ్యక్షులను ప్రతిపాదించండి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చ్ 11 జనం సాక్షి

పదవులు అనేవి బాధ్యతయుతంగా ఉండాలి కానీ, పదవులు తీసుకుని అలంకరణప్రాయంగా ఉండొద్దని , ప్రజల కోసం సేవ చేసే సమర్థవంతమైన వ్యక్తులను ప్రతిపాదించాలని డిసిసిబి అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. నిరంతరం పార్టీ కోసం కష్టపడి , నిబద్ధతగా పనిచేసిన కార్యకర్తలను అక్కున చేర్చుకుని సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. బుధవారం గోపాలపేట, ఏదుల కేంద్రాలల్లో మండల పార్టీ అధ్యక్షు, కార్యవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి శివసేన రెడ్డి హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి పెద్దపీఠం వేయబోతున్నట్లు తెలిపారు. ఎప్పుడైనా ప్రజలకు నిరంతరమైన సేవ చేసేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.బి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాన్ని చేస్తున్న ప్రతిపక్ష నాయకుల పై నిరాధారణమైన మాటలు మానుకోవాలనీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్పందించి వెంటనే తిప్పి కొట్టే ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే ఎలాంటి వర్గాలు



లేకుండా, ఐక్యతగా ఉంటూ పని చేద్దామని, ఎలాంటి అపోహలు లేకుండా అందరం కలిసి మెలిసి పనిచేసే పార్టీని ముందు తీసుకెళ్లాలని , ప్రజలకు సేవలు అందించడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అజెండా అన్నారు. కొత్తగా ఎన్నుకున్న మండల అధ్యక్షుల కార్యవర్గానికి సంబంధించిన అంశాలపై మాట్లాడారు. మండల అధ్యక్షులుగా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించారు. మండల అధ్యక్షులుగా నియమించిన వారికి త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేనున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఒబిసి నాయకులు కోట్ల రవి, సీనియర్ నాయకులు తిరుపతయ్య, బ్రహ్మచారి, సాయి చరణ్ రెడ్డి పాండు సాగర్, రణధీర్ రెడ్డి, మండలాధ్యక్షుడు గణేష్ గౌడ్, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు ఆదిత్య, సర్పంచులు లోకారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జోగు శాంతన్న, శ్రీనివాస్ చారి,శివ, కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక రంజాన్ : వల్లూరు వీరేష్

జడ్చర్ల, మార్చి 11 (జనంసాక్షి): భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ, ఇఫ్తార్ విందు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మండల బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు వల్లూరు వీరేష్ మాట్లాడారు. ఇమామ్ జహంగీర్, రషీద్, ఇంతియాజ్, అహ్మద్, బాబుజాని, మహమూద్, నల్లాల పాషా, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

